

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం 17-11-2026 పేజీలు : 16

తొర్రూరులో 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం..

- లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత..
-ఎదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యం
- డోలు చప్పళ్లు, మంగళవాయిద్యాల మధ్య ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్‌కు లబ్ధిదారుల ఘన స్వాగతం..

12 పేజీలో...

మన్సాన్‌పల్లిలో అక్రమ నిర్మాణాల దందా!



- ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ పంజా..
- అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?
- 1954-55 రికార్డుల్లో సర్కారు భూములు.. నేడు పట్టా భూములుగా మార్పు!
- 187, 188 సర్వే నంబర్లలో అనుమతుల్లేకుండా భారీ ప్రహరీ గోడ!
- 189 సర్వే నంబరులో అనుమతులు లేకుండానే భవన నిర్మాణ పనులు!
- 72 బై నంబర్లతో భూముల కన్వర్షన్.. గతంలో దరఖాస్తులను తిరస్కరించిన ఆర్డీఓ!

4 పేజీలో...

కల్వకుర్తిలో భగవద్గీత పోటీల సందడి!

16 పేజీలో...

కార్తీక తొలి సోమవారం వేళ కల్వకుర్తిలో అన్నదాన మహోత్సవం!

వెంకటేశ్వర స్వామి ఆలయంలో కిటకిటలాడిన అన్నప్రసాద భవనం
- రోజురోజుకు పెరుగుతున్న స్వాముల తాకిడి!

14 పేజీలో...

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- చైర్మన్‌గా ఇటిక్యాల సురేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ
- రైతులకు అండగా సహకార సంఘాలు పనిచేయాలి:
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



భిక్కనూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధితోనే గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్ ఇటిక్యాల సురేందర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌గా సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు సైతం బాధ్యతలు స్వీకరించారు.

రైతులకు సేవలందించడంలో పీఏసీఎస్‌లదే కీలకపాత్ర

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

7 పేజీలో...

నీటి వృథాను అరికట్టాలి..

- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
- పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలపాలి
- మండల ప్రత్యేక అధికారి గంగాధర్
- రైతు సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

5 లో

మున్సిపాలిటీకి 165 సింగరేణి దుకాణాలు?

- రెవెన్యూ అధికారుల ప్రత్యేక సర్వే

8 పేజీలో...

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక బాలల గ్రామసభలు

10 పేజీలో...

కొత్తకొండ వీరభద్రుడి బ్రహ్మోత్సవాల్లో టెండర్ల మాయాజాలం!

9 లో...

వెంకటాపూర్‌లో వివో భవన నిర్మాణానికి భూమిపూజ

గ్రామ సర్పంచ్ శ్రావణి గంగ శేఖర్



ముధోల్ : నవంబర్ 16 : విజన్ ఆంధ్ర : గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. వెంకటాపూర్ గ్రామంలో వివో భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రావణి గంగ శేఖర్, ఉప సర్పంచ్ వసంత దావు ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు వివో భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవన నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను సౌకర్యవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లంబాడి సాయినాథ్, సురేష్ గౌడ్, గుజ శేఖర్, గౌతమ్, ఐకేపీ ఎం సార్ గురు చరణ్, సీసీ జ్యోతి, అధ్యక్షురాలు సింగిటి సవిత, గుజేకర్ రాజు, గ్రామ పెద్దలు మాచర్ల సాయిలు, ఓరగంటి పోశెట్టి, సింగిటి హనుమాన్లు, మచ్చార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. వివో భవన నిర్మాణంతో గ్రామంలో మహిళా సంఘాలకు మరింత సౌకర్యం కలగనుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో జణజ చైర్మన్ గడీల రాంరెడ్డి

సదాశివపేట :విజన్ ఆంధ్ర: వెల్టూర్ గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో లబ్ధిదారులతో మొదటి విడత ఇండ్లు 63 మంజూరైనవి కంప్లీట్ అయినవి ఇండ్లు11 మిగతా ఇండ్లు కన్స్ట్రక్షన్ లో ఉన్నాయి .జణజ చైర్మన్ గడీల రాంరెడ్డి సదాశివపేట మండలంలో వెల్టూర్ గ్రామానికి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల 27 మంజూరు అయినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పేదలకు ఇస్తుంది . ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కరణం సందీప్ , పంచాయతీ కార్యదర్శి అనిల్, వివిధ గ్రామ సర్పంచులు సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్, మగ్గంపటేల్ ,మోహన్ గౌడ్, భారతమ్మబాబు, విజయలక్ష్మి శివానంద గౌడ్, తులసి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్, వార్డ్ సభ్యులు రాకేష్, సుందర్, గ్రామ పెద్దలు తొంట రాజు, శ్రీకాంత్ పటేల్, సామిల్, సురేష్, చోటు, ఈశ్వర్,

షబ్బీర్ హుస్సేన్, ఫయాజ్ ,తదితరులు పాల్గొన్నారు



షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఇళ్లకు మంటలు

రూ.50 వేల నగదు, నిత్యావసర వస్తువులు, శనగల బస్తాలు దగ్ధం..

- బాధిత కుటుంబాలకు భారీ నష్టం

ముధోల్ : నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు ఇళ్లలో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన ముధోల్ మండల కేంద్రంలోని కొలీ గల్లీలో సోమవారం ఉదయం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇళ్లలోని సామగ్రి కాలిపోయి బాధిత కుటుంబాలకు భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో కందోల్ల గంగవ్వ, కందోల్ల అనిత, జింకొల్ల పండరీకి చెందిన ఇళ్లు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా గంగవ్వ ఇంట్లో దాచుకున్న సుమారు రూ. 50 వేల నగదుతో పాటు నిత్యావసర వస్తువులు, ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. అదేవిధంగా జింకొల్ల ఎర్రన్నకు చెందిన మందు సంచులు, 10 శనగల బస్తాలతో పాటు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. కందోల్ల అనిత, జింకొల్ల పండరీ ఇళ్ల పైకప్పు భాగాలు, ఇతర సామగ్రి కాలిపోవడంతో తీవ్ర నష్టం జరిగింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలు ఇతర



ఇళ్లకు వ్యాపించకుండా సకాలంలో చర్యలు చేపట్టడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ఆర్ఐ నారాయణ పాటిల్, జీపీవో నర్సయ్య, కౌసర్ ఖాన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. నష్టం వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షలో రబీంద్రా విద్యార్థుల ప్రతిభ

- లెవల్-2లో ఎంపికై కన్సొలేషన్ బహుమతితో పాటు నగదు పురస్కారం కైవసం

ముధోల్, నవంబర్ 16: విజన్ ఆంధ్ర :రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షలో ముధోల్ లోని రబీంద్రా ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటుకున్నారు. హైదరాబాద్‌లోనికేశవ్‌మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించినరాష్ట్రస్థాయి గోవిజ్ఞాన్ పరీక్షలో పాఠశాలకు చెందినబి.సంజీవిని, జెడ్. సంజన లెవల్-2 విభాగంలో ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లా నుంచి ఎంపికయ్యారు. ఈసందర్భంగా వారు కన్సొలేషన్ బహుమతితో పాటు రూ. 1,000 నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విజయంపై పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాల విద్యార్థినులు బహుమతులు సాధించడం ఎంతోగర్వకారణమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని



ఆకాంక్షించారు. ఈ పరీక్షలో పాల్గొన్న నలుగురు విద్యార్థినులు శ్రావణి, మనస్వి, బి.సంజీవిని, జెడ్. సంజనలలో ఇద్దరు కన్సొలేషన్ బహుమతులు పొందగా, మిగిలిన ఇద్దరు ప్రతిభా పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్. ప్రతాప్. గంగాధర్. అనిల్ మురళి. నర్సయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- పెద్దవంగర మండలంలో 513 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్ల మంజూరు

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 16(విజన్ ఆంధ్ర) పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండల కేంద్రంలో ఉన్న సాయి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 513 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను మంజూరు చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి .

ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..లి ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన పింఛన్ల మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధాప్యంలో ఉన్నవారికి, జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక భరోసా అని అన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ ద్వారా లబ్ధిదారులు తమ నిత్యావసర అవసరాలను తీర్చుకోవడంతో పాటు గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

పెద్దవంగర మండలంలో ఒకేసారి 513 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమైన



విషయమని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి వారి నమన్యల వరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, పేదలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తమకు పింఛన్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆర్థికంగా తమకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రామకృష్ణాపూర్,నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో పేకాట స్థావరంపై ఆది వారం పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ముగ్గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన వారిలో అజ్మీరా బొజ్జు,సంద్ర సురేష్,సంద్ర ఎల్లయ్య ఉన్నారు. పరారీలో కుంసోత్ సరేందర్,సంద్ర రాములు, భూక్యా రతిలాల్ ఉన్నట్లు పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ పేర్కొన్నారు. పట్టుబడిన వారి నుంచి మూడు సెల్ ఫోన్లు,2600 నగదు,పేకా ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

కర్రతో దాడిచేసిన కుమారుడి అరెస్ట్



మందమర్రి, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : కన్నతల్లిని కుమారుడు కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మందమర్రి పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక విద్యానగర్లో ఇల్లు ఖాళీ చేయించే విషయంలో వివాదం తలెత్తినట్లు తెలిపారు. పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గాదె సారక్క (65) ను కొడుకు గాదె రాజమల్లు రోకలి కర్రతో తలపై బలంగా కొట్టి హత్యాయత్నం చేశారు. కాగా నిందితుడైన రాజమల్లును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

నాణ్యమైన విద్యను అందించేలా చూడాలి

పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేయబడుతుందని.. వీటిని సద్వినియోగం చేసుకొని మరింత నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని పాఠశాలలో తనఖీ బృందం నాయకురాలు స్వర్ణ , జిల్లా సెక్టోరియల్ అధికారి కే విజయలక్ష్మి పేర్కొన్నారు... సోమవారం మండలంలోని వెలగనూరు ఉన్నత పాఠశాలను వారు పరిశీలించారు.. ప్రార్థన నుంచి మొదలు ఉపాధ్యాయుల బోధన తీరు, పరీక్షల నిర్వహణ, రికార్డులు, నోట్ బుక్స్, బేస్ లైన్ పరీక్షలు.. ఫలితాలు, పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజనం తదితర అన్ని అంశాలు పరిశీలించారు.. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.. ఉపాధ్యాయులు మరింత నాణ్యమైన విద్యనందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తనకి బృంద సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



పత్రాలు చూపుతున్నా.. రిజిస్ట్రేషన్‌కు చిక్కులెందుకు?

- మంగోల్ 512, 514 సర్వే నంబర్ల భూములపై జమాల్ షరీఫ్ కొత్త వాదన

- 40 ఏళ్లుగా సాగులో ఉన్నామని, రైతుబంధు తమకే వస్తోందని వెల్లడి

- ఖరీజ్ ఖాతా ఆరోపణలను తోసిపుచ్చిన జమాల్ షరీఫ్

-పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి



కుకునూర్‌పల్లి, నవంబర్ 16, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలోని 512, 514 సర్వే నంబర్ల భూముల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ భూములపై తమకే హక్కులు ఉన్నాయని జమాల్ షరీఫ్ (తండ్రి మౌలా షరీఫ్) సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పత్రాలు చూపిస్తూ తన వాదన వినిపించారు. ఇప్పటికే ఈ భూములపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సుమారు 40 ఏళ్లుగా భూములు తమ ఆధీనంలోనే ఉన్నాయని, అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నామని జమాల్ షరీఫ్ తెలిపారు. రైతుబంధు నిధులు కూడా తమకే జమ అవుతున్నాయని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. భూములు ఖరీజ్ ఖాతాలో ఉన్నాయంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. సమీర్‌కు ఈ భూములపై ఎలాంటి హక్కులు ఉన్నాయో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. వీడియోలు చూపిస్తూ అధికారులను బెదిరించడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించడం సరికాదని ఆరోపించారు. గతంలో ఈ భూములను పూస కృష్ణ తదితరులకు విక్రయించినప్పటికీ రిజిస్ట్రేషన్ జరగలేదని, ప్రస్తుతం సాధాలైనామా ఆధారంగా రిజిస్ట్రేషన్‌కు సిద్ధమవుతుండగా సమీర్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఇరువైపుల వాదనలు, సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి రెవెన్యూ నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని జమాల్ షరీఫ్ కోరారు.

బహిరంగంగా కొనుగోలు చేస్తున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి

- హుస్నాబాద్ బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డులో వేలం పాట విధానంలో కొనుగోలు చేయవలసిన రిటైల్ లైసెన్సుడు వ్యాపారస్తులు పత్తి,మొక్కజొన్నలను తమ సొంత ఇంటివద్ద,కిరాయిలు తీసుకున్న షెటర్ల వద్ద యదేచ్ఛగా కొనుగోలు చేస్తున్న మార్కెట్ సిబ్బంది దృష్టి పెట్టకపోవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి,మొక్కజొన్నకు బహిరంగ మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువగా ఉన్న పోటీ విధానం మార్కెట్లో చేపడితే ఇంకా ఎక్కువగా లాభపడే అవకాశాలు రైతులకు ఉంటాయన్నారు.తూనికల కొలతల సంస్థ ప్రతి సంవత్సరం సీజన్ కు ముందు విధిగా వారి యొక్క ఎలక్ట్రిక్ కాంటాలను చెక్ చేయవలసి ఉంటుంది,మట్టి, సంచి కిలో అని,నగదు కట్టింగ్ అని రైతులను దోపిడీ చేస్తున్నారని,కొంతమందికి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నారన్నారు.మంత్రి ఇలాకోలోనే రైతును దోపిడీ చేస్తున్నారని,వెంటనే ఇట్టి విషయంలో మార్కెట్ సెక్రటరీ మార్కెట్ యార్డ్ లో కొనుగోలు చేసే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బిఎస్పి పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. లేకపోతే బీఎస్పీ పార్టీ పక్షాన మార్కెట్ కార్యాలయంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, డేగల వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా జాతీయ మాలమహానాడు సన్నాహక సమావేశం

మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలకు సిద్ధం కావాలి

జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి అరే కిషోర్ పిలుపు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం రోజున జాతీయ మాలమహానాడు నూతన జిల్లా కమిటీ కోసం జరిగిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆరె కిశోర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేది రోజు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగే సిద్దిపేట జిల్లా నూతన కమిటీ ఏర్పాటు సమావేశంలో నియోజకవర్గ నుండి అత్యధికంగా మాల కుల బాంధవులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్న రాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,అదే విధంగా గ్రామ గ్రామాన మండలాల వారిగా నూతన కమిటీలు ఏర్పాటు చేసి రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఇతర అనేక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్,జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుండ్ర సుమన్, హుస్నాబాద్ మండల నాయకులు సుంకే రమేష్, వెన్న సారయ్య, బత్తుల మల్లయ్య, బాలకృష్ణ,చిగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి మూడు దరఖాస్తులు

లక్షెట్టిపేట, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : లక్షెట్టిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా అందిన దరఖాస్తుల్లో మెప్మా టైలరింగ్ బిల్లుల చెల్లింపు, రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా తనకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని కోరుతూ పాలకుర్తి అశోక్ దరఖాస్తు సమర్పించారు. అలాగే పట్టణంలోని తిలక్ నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తోగరు ప్రభాకర్ దరఖాస్తు అందజేశారు. ప్రజల నుంచి మొత్తం మూడు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో అనిల్ వెల్లడించారు.

నూతన ఎస్సైను ఘన సన్మానించిన సర్పంచ్‌లు

గాదిగూడ,నవంబర్ 16(విజన్ ఆంధ్ర):మండలనికి నూతన ఇంచార్జీ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాణావత్ ఈశ్వర్ ను సోమవారం కొలమా,పరస్వాడ గ్రామపంచాయతీల సర్పంచ్ లు స్వాతి జగనాథ్ రాథోడ్,కళ్యాణి షేసెందర్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై బాణావత్ ఈశ్వర్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింబారావ్ కోహచ్చాడా,తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిరంజీవి, మనోహర్, మునిపల్లి నాగరాజు కుటుంబాల నూతన గృహప్రవేశ వేడుకల్లో సోమవారం సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం పుట్టుపంచల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిరంజీవి అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు,



నాయకులు వార్డు సభ్యులు వెంకటేశం, నాగేంద్ర రాజు, హషం అలీ, మనోహర్, చంద్రయ్య, కిష్టయ్య, ఈశ్వరప్ప, కుమ్మరి అంజయ్య, మానేయ భాస్కర్, బాబూజీ తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తులకు స్వాగతం పలికి.. పల్లకిని మోసిన జనార్దన్ రాథోడ్

– పండర్‌పూర్ పాదయాత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం

నార్నూర్, నవంబర్ 16(విజన్ ఆంధ్ర): పండర్‌పూర్ విఠల్ రుక్మిణి పాదయాత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ అన్నారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో తుకారాం మహారాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే విఠల్ రుక్మిణి పండర్‌పూర్ యాత్రలో భాగంగా అసిఫాబాద్ నుంచి బయలుదేరిన భక్తుల పాదయాత్ర సోమవారం ఉట్నూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జనార్దన్ రాథోడ్ తన స్వగృహంలో యాత్రికులకు ఘనంగా స్వాగతం పలికారు. పల్లకికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వయంగా పల్లకిని మోస్తూ భక్తులతో కలిసి యాత్రలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక యాత్రల వల్ల ప్రజల్లో భక్తిభావం, ఐకమత్యం పెంపొందుతాయని అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో ఈ యాత్ర కొనసాగడం అభినందనీయమన్నారు. యాత్ర ఆదిలాబాద్ చేరుకున్న అనంతరం అక్కడి నుంచి ప్రత్యేక రైలు ద్వారా భక్తులు పండర్‌పూర్‌కు సురక్షితంగా చేరుకోవాలని విఠలేశ్వరుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో అరికెల అశోక్, కొమ్ము రాంచందర్, జాధవ్ రవి, తులసి మహారాజ్‌తో పాటు పలువురు మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

మన్సాన్‌పల్లిలో అక్రమ నిర్మాణాల దందా!

- ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ పంజా..
- అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?
- 1954-55 రికార్డుల్లో సర్కారు భూములు.. నేడు పట్టా భూములుగా మార్పు!
- 187, 188 సర్వే నంబర్లలో అనుమతుల్లేకుండా భారీ ప్రహరీ గోడ!
- 189 సర్వే నంబరులో అనుమతులు లేకుండానే భవన నిర్మాణ పనులు!
- 72 బై నంబర్లతో భూముల కన్వర్షన్.. గతంలో దరఖాస్తులను తిరస్కరించిన ఆర్డీఓ!



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 16) : కొండాపూర్ మండలం మన్సాన్‌పల్లి గ్రామ పరిధిలోని సండే మార్నింగ్ విల్లా వెంచర్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములుగా నమోదైన భూములు పట్టా భూములుగా ఎలా మారాయి? అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడలు, భవన నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయి? పంచాయతీ అధికారుల పర్యవేక్షణ ఏమైంది? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సర్కారు భూములు.. పట్టాలుగా ఎలా మారాయి?

1954–55 కాస్రా పహాణి రికార్డుల ప్రకారం సుమారు 48 ఎకరాల భూమి ప్రభుత్వ భూములుగా నమోదై ఉంది. అందులో సుమారు 45 ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లి పట్టా భూములుగా మారినట్లు భూ రికార్డులు, ప్రస్తుత పరిస్థితులపై విచారణ జరగాల్సిన అవసరం ఉంది. శ్రీ ఇన్‌కోర్ రియాల్టీ ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన భూ వ్యవహారాల్లో రెవెన్యూ శాఖ అనుసరించిన విధానంపై సమగ్ర పరిశీలన అవసరం. ప్రభుత్వ భూముల స్వరూపం ఎలా మారింది? రికార్డుల్లో మార్పులకు ఆధారాలేమిటి?

187, 188 సర్వే నంబర్లలో భారీ ప్రహరీ గోడ!

సండే మార్నింగ్ విల్లా వెంచర్ పరిధిలోని 187, 188 సర్వే నంబర్లలో అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణం కొనసాగుతోంది. మరోవైపు 189 సర్వే నంబరులోనూ అనుమతులు లేకుండా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నా పంచాయతీ అధికారులు ఎందుకు స్పందించడం లేదు? నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

నోటీసులు జారీ చేయరా.. నిర్మాణాలు ఆపరా?

అనుమతులు లేని నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాల్సిన పంచాయతీ అధికారులు కాలయాపన చేస్తున్నారు. నిర్మాణ పనులు కొనసాగుతున్నా చర్యలు తీసుకోకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం పంచాయతీ అధికారుల విధి కాదా? నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహించడమేనా?

189 సర్వే నంబరులో 72 బై నంబర్లు.. వరద కాలువల సంగతేంటి?

189 సర్వే నంబరులో ఏకంగా 72 బై నంబర్లు సృష్టించి భూముల కన్వర్షన్ ప్రక్రియ చేపట్టడం వెనుక అసలు కథేమిటి? ఈ ప్రాంతంలో నాలుగు పెద్ద, మూడు చిన్న వరద కాలువలు ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన భూముల కన్వర్షన్ ప్రక్రియ ఎలా సాగింది? ఇరిగేషన్ నిబంధనలు పాటించారా? గతంలో ఇదే భూములకు సంబంధించిన కొన్ని కన్వర్షన్ దరఖాస్తులను అప్పటి ఆర్డీఓ తిరస్కరించారు. మరి ఇప్పుడు అదే భూముల విషయంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి? గతంలో తిరస్కరించిన దరఖాస్తులకు ఇప్పుడు అనుమతులు ఎలా వచ్చాయి?

అధికారుల నిర్లక్ష్యమే అక్రమ నిర్మాణాలకు అండగా మారిందా?

ప్రభుత్వ భూముల రికార్డులు, పట్టా మార్పులు, నాలా కన్వర్షన్లు, ఇరిగేషన్ వరద కాలువలు, పంచాయతీ నిర్మాణ అనుమతులు.. ఇలా అనేక అంశాలు ఈ వ్యవహారంలో కీలకంగా మారాయి. భూముల రికార్డులను పరిశీలించి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి.

ప్రభుత్వ భూములు పట్టా భూములుగా ఎలా మారాయి? 189 సర్వే నంబరులో 72 బై నంబర్లకు అనుమతులు ఎలా వచ్చాయి? 187, 188 సర్వే నంబర్లలో ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? 189 సర్వే నంబరులో భవన నిర్మాణ పనులకు ఎవరు అనుమతులు ఇచ్చారు? గతంలో తిరస్కరించిన కన్వర్షన్ దరఖాస్తులపై ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలేమిటి?

ఈ ప్రశ్నలన్నింటికీ సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అప్పటివరకు అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆదివాసీ నాయకుడిని అవమానించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- సోషల్ మీడియాలో చెప్పల దండతో అవమానించడంపై పోలీసులకు ఫిర్యాదు

గాదిగూడ, నవంబర్ 16(విజన్ ఆంధ్ర): ఆదివాసీ సమాజ హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడిని సోషల్ మీడియా వేదికగా చెప్పల దండతో అవమానించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గాదిగూడ మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆదివాసీ సమాజం అభ్యున్నతి, హక్కుల సాధన కోసం పోరాడుతున్న నాయకుడిని ఈ విధంగా అవమానించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఆదివాసీ గిరిజన సమాజంలో వర్గ విభేదాలు తలెత్తడానికి కారణమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యులైన వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు జావుడే ధావుజి, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మారప గంగారాం, రాజ్ గొండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు గెడం సేడ్ము, తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి పెంధోర్ మధు, ఏఎస్యూ ప్రధాన కార్యదర్శి కోవ మహేష్, ఏఎస్యూ గౌరవ అధ్యక్షుడు సోయం మాణిక్, మెస్రం భీంరావు, హీరేకుమ్ర దేవ్‌రావు, ఆత్రం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలి

ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించాలి

- విద్యార్థినుల భద్రతకు ముప్పు..

- తక్షణమే నిధులు మంజూరు చేయాలి

- AIPSU జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్

ముధోల్, నవంబర్ 16: విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మించాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఐఎఫ్ఎస్ఓ) నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్ డిమాండ్ చేశారు. కళాశాల ప్రాంగణానికి రక్షణ గోడ లేకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో నెలకొన్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ.. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో బయటి వ్యక్తులు ఎలాంటి నియంత్రణ లేకుండా కళాశాల ప్రాంగణంలోకి వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినుల భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు, తరగతుల సమయంలో బయటి వ్యక్తుల సంచారం వల్ల విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతోందన్నారు. అంతేకాకుండా కళాశాల సమయం ముగిసిన తర్వాత రాత్రి వేళల్లో, సెలవు రోజుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలలో నెలకొన్న భద్రతాపరమైన సమస్యలను ప్రిన్సిపల్ సైతం గుర్తించినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల భద్రత, కళాశాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంటనే స్పందించాలని కోరారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి, పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గడపాలి పరమేష్ విజ్ఞప్తి చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

- గిరిజనుల సమస్యలను నూతన ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లిన సర్పంచులు

గాదిగూడ, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర):గాదిగూడ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బాదావత్ ఈశ్వర్‌ను సోమవారం కొలామా గ్రామ సర్పంచ్ రాథోడ్ స్వాతి, పరస్వాడ బి గ్రామ సర్పంచ్ రాథోడ్ కళ్యాణి షేసెందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం ఎస్ఐ బాదావత్ ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా, ప్రజలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్, షేసెందర్, లింబారావ్ తదితరులు పాల్గొన్నారు.



నీటి వృథాను అరికట్టాలి..

- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

- పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలపాలి

- మండల ప్రత్యేక అధికారి గంగాధర్

- రైతు సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష



గాదిగూడ, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): మండలంలోని నీటి వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, తాగునీటి వృథాను అరికట్టాలని మండల ప్రత్యేక అధికారి గంగాధర్ సూచించారు. సోమవారం గాదిగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సేంద్రియ సాగుతో భూసారం పరిరక్షణ

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని గంగాధర్ సూచించారు. పంట అవశేషాలు, వశువుల ఎరువు, కంపోస్టును అధికంగా వినియోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఏటా యూరియా, ఎన్‌పీకే వంటి రసాయన ఎరువులపై ఆధారపడటం వల్ల నేలలోని సహజ పోషకాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. పత్తి పంట కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలిపి ఎరువులుగా వినియోగించుకోవాలని కోరారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని పోషకాలు దెబ్బతింటాయని, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు.

రేషన్ కార్డుల వివరాల పరిశీలన

మండలంలో మొత్తం 6,691 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటిలో 66 అన్నపూర్ణ, 1,199 అంత్యోదయ, 5,400 ఆహార భద్రత కార్డులు ఉన్నట్లు సమావేశంలో సంబంధిత అధికారులు వివరించారు. మొత్తం బియ్యం కోటా 1,554 క్వింటాళ్లుగా వెల్లడించారు. రేషన్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.వారసత్వ పట్టాల పెండింగ్ పరిష్కారానికి సహకరించాలి.మండలంలో వారసత్వ పట్టాలకు సంబంధించి సుమారు 80 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 329 కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయగా, గత నెలలోనే 139 సర్టిఫికెట్లు అందించినట్లు వివరించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి గ్రామ సర్పంచులు చొరవ తీసుకొని అర్హులైన వారిని కార్యాలయానికి పంపించాలని కోరారు. వారసత్వ పట్టాల కోసం మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, పట్టాకు సంబంధించిన ఆర్‌వై పత్రం, చట్టబద్ధ వారసుల ఆధార్ కార్డులు సమర్పించాలని సూచించారు.అయితే, చాలా సంవత్సరాల క్రితం మరణించిన వారి విషయంలో మరణ ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాంటి సందర్భాల్లో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్మానం చేసి సమర్పిస్తే విచారణ అనంతరం కుటుంబ సభ్యుల ధ్రువీకరణకు అవకాశం కల్పించాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ గంగాధర్, ఏఓ యంకన్న, సీడీపీఓ శారద, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ నితిన్ ఇంద్రవెల్లి వైస్ మార్కెట్ చేర్మెన్ సోయం మారుతీ,సర్పంచ్ లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజులగూడ ఫంక్షన్ హాల్‌లో చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

- పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వేదిక మార్పు

నార్నూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 18న రాజులగూడ గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నార్నూర్ ఎంపీడీవో పుల్లారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, లబ్ధిదారులు హాజరుకానున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజులగూడ ఫంక్షన్ హాల్‌ను వేదికగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మీడియా మిత్రులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

సీఐ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన హుస్నాబాద్ న్యాయవాదులు



హుస్నాబాద్ నవంబర్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన న్యాయవాదులు ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో గతంలో విధులు నిర్వహించిన సీఐ శ్రీనివాస్ ప్రస్తుతం ఎల్కతుర్తి మండలంలో విధులు నిర్వహిస్తునందున న్యాయవాదులు మర్యాద పూర్వకమగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఏజీపీ,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ కన్నోజు రామకృష్ణ మాట్లాడుతూ గతంలో హుస్నాబాద్ సీఐగా విధులు నిర్వహించినప్పుడు సీఐ శ్రీనివాస్ పేద ప్రజలకు సత్వర న్యాయం కొరకు కృషి చేశారని, కక్షిదారులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా కేసులను త్వరగా పరిష్కరించెందుకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్, న్యాయవాదులు జూమ్లాల్ నాయక్,కే.రవీందర్, వి కుమార్,ఎం సాయి, విశ్వతేజ, పార్నంది. ప్రవీణ్, తిరుపతి నాయక్, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

బాదంపెల్లి గ్రామంలో వివో భవన నిర్మాణానికి భూమిపూజ

జన్నారం, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : బాదంపెల్లి గ్రామంలో సర్పంచ్ సామాన్ల విజయలక్ష్మి లక్ష్మీ రాజాం చేతుల మీదుగా వివో భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. జన్నారం మండలంలోని బా దంపల్లి గ్రామంలో వీబీజీ రాం జి నిధుల నుండి మంజూరు అయిన వివో భవన నిర్మానానికి సోమ వారంరోజున సర్పంచ్ సామాన్ల విజయలక్ష్మి లక్ష్మీ రాజాం చేతుల మీదుగా భూమిపూజ చేశారు. అ నంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళ స్వయం సహా యక సంఘాలు సమావేశాలు, కార్యకలాపాలను సమర్ధవంతంగా కొనసాగించేం దుకు వివో భవనం సౌకర్యంగా వుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీ రాజాం, ఉప సర్పంచ్ మోట పలుకుల లక్ష్మీనారా యణ, వార్డు సభ్యులు రాజేష్, రవి, శంకర్, రాజేం దర్, మాజీ సర్పంచ్ కాశెట్టి లక్ష్మ న్, కార్యదర్శి సం తోష్, ఐకెపి సబ్యులు సదాచారి, రజిత, రమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

487 మందికి కొత్త పెన్షన్లు మంజూరు కావడం హర్షణీయం

- పేదల సంక్షేమానికి ప్రజాపాలన ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల గంగారెడ్డి



ముధోల్, నవంబర్ 16: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో గత పదేళ్లుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రజాపాలన ప్రభుత్వంలో ముధోల్ మండలానికి 487 కొత్త పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పెన్షన్ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ప్రత్యేక కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల గంగారెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు కొత్త పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పెన్షన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్‌కు ముధోల్ మండల ప్రజలు, లబ్ధిదారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా పెన్షన్లు మంజూరు కావడంతో తమకు ఆర్థిక భరోసా లభించిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

తుంగగూడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ...

- పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం..

- సర్పంచ్ మడావి వెంకటేష్



బెల్లంపల్లి నవంబర్ 16 విజన్ ఆంధ్ర : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తాటిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ మడావి వెంకటేష్ అన్నారు.

కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని తుంగగూడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. లబ్ధిదారుడి ఇంటి స్థలంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి, దశలవారీగా అందించే ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మైదం రమేష్, గోలేటి స్వామి, కసడి శీను, పావులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

MSF దండేపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా జిల్లపెల్లి వినయ్ రాజ్ మాదిగ



దండేపల్లి, నవంబర్16(విజన్ ఆంధ్ర) : సామాజిక పరివర్తకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు MRPS సంస్థాగత నిర్మాణంలో భాగంగా సోమవారం దండేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. MRPS మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నూరి విష్ణు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా MRPS నియోజకవర్గ ఇన్‌చార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా దండేపల్లి మండల MRPS నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా జిల్లపెల్లి వినయ్ రాజ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా తగరపు హరీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఆవుల సురేష్ మాదిగ, కార్యదర్శిగా కన్నెపెల్లి గణేష్ మాదిగ ఎన్నికయ్యారు. అదేవిధంగా పూర్తి స్థాయి మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో MRPS పట్టణ అధ్యక్షుడు గారే చంద్రశేఖర్ మాదిగ, MRPS బెల్లంపల్లి మండల ఇన్‌చార్జి కుష్ణపెల్లి రాజలింగు మాదిగ, నాతర శివ మాదిగతో పాటు దండేపల్లి మండల MRPS, మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు కుశనపెల్లి చిన్నయ్య మాదిగ, మండల ఇంచార్జ్ తగరపు సత్యం, అంబేద్కర్ సంఘము అధ్యక్షులు లింగపెల్లి బాపన్న, సీనియర్ పాత్రికేయులు బచ్చల శుభాష్, మండల మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంతెన నవీన్, సీనియర్ నాయకులు ఆవుల గంగయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరెపెల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి ప్రమోద్, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు నాయకులు శు భాకాంక్షలు తెలియజేస్తూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మీఖీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు,

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- పెద్దమల్లారెడ్డి పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం
- చైర్మన్‌గా ఇటిక్యాల సురేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ
- రైతులకు అండగా సహకార సంఘాలు పనిచేయాలి:
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



భిక్కనూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధితోనే గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్ ఇటిక్యాల సురేందర్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌గా సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు సైతం బాధ్యతలు స్వీకరించారు.

రైతులకు సేవలందించడంలో పీఏసీఎస్‌లదే కీలకపాత్ర

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయానికి అవసరమైన సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పీఏసీఎస్‌లు కేవలం రుణాల పంపిణీకే పరిమితం కాకుండా రైతులకు అన్ని రకాల సేవలు అందించే సమగ్ర కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు తదితర రంగాల్లోనూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

పెద్దమల్లారెడ్డి పీఏసీఎస్ నూతన చైర్మన్ ఇటిక్యాల సురేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన షబ్బీర్ అలీ.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సామగ్రి సకాలంలో అందుబాటులో ఉండేలా పాలకవర్గం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

గ్రామస్థాయిలోనే రైతులకు అవసరమైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, చిన్నచిన్న పనుల కోసం రైతులు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా పీఏసీఎస్‌లు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, రైతులు

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామేశ్వరపల్లి సొసైటీ చైర్మన్ బద్దం ఇంద్రకల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య, ఆశబోయిన శ్రీనివాస్, పెద్దమల్లారెడ్డి సొసైటీ పాలకవర్గ సభ్యులు తూముల నర్సింలు, చిన్నోల్ల నర్సింలు, బైండ్ల పరుష రాములు, తిరుమల స్వామి, పెంటల నర్సా గౌడ్, సిద్ధారెడ్డి, తూడి రాజు, పెంటయ్య, మంద బాబు, తమగల సిద్ధవ్వ, మాసేటి భవాని తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, తిరుమల గౌడ్, ఐరేని సందీప్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, అబ్బరబోయిన స్వామి, రామస్వామి గౌడ్, భూమని బాలరాజ్, బల్యాల సుదర్శన్, లింగారెడ్డి, అంకం కృష్ణారావు, శ్రీకాంత్, రాకేష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినీత్, మధు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, సీనియర్ పాత్రికేయులు ఇటిక్యాల ఇంద్రసేనారెడ్డి, మాజీ డైరెక్టర్ బాబు, నటలింగం తదితరులు హాజరయ్యారు. వివిధ సహకార సంఘాల చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

నేడు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



ముధోల్, నవంబర్ 16: విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని డిలాక్స్ ఫంక్షన్ హాల్‌లో రేపు ఉదయం 10 గంటలకు నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీజేపీ ముధోల్ మండల నాయకులు కోరి పోతన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ హాజరై అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లను అందజేయనున్నారు. కావున నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరి పోతన్న కోరారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం

దండేవల్లి16 నవంబర్ (విజన్ ఆంధ్ర)మండలంలోని దండేపల్లి,వెల్గనూర్ గ్రామాలలో ఐకేపీ అధ్వర్యంఓ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, నెల్కి వెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ ముత్యాల శ్రీనివాస్ లు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ బిళ్లకూరి శంకరయ్య, గ్రామాల సర్పంచులు మానస తులసి,అజ్మీర రాజేశ్వర్ నాయక్, ఉపసర్పంచులు శ్రీలత లక్ష్మణ్, సిరికొండ నవీన్,ఎపిఎం తోట లక్ష్మి, అయా గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గురుసింగ బాపు ఏకగ్రీవ ఎన్నిక

మహాదేవపూర్ నవంబర్ 16(విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చంద్రుపల్లి సర్పంచ్ గురుసింగ బాపు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మాడ గెస్ట్ హౌస్‌లో మండలంలోని సర్పంచుల సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఈ ఎన్నిక నిర్వహించినట్లు సర్పంచులు తెలిపారు. మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎడపల్లి సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి, కోశాధికారిగా బేగ్లూర్ సర్పంచ్ ఆకుల రాజయ్య, ప్రచార కార్యదర్శిగా బిసుల లావణ్య రాజేష్ తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచుల డివిజన్ అధ్యక్షుడు కొండగొర్ల బాపు, మాజీ ఎంపీపీ రాణిబాయి, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటకం అశోక్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గురుసింగ బాపు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, గ్రామపంచాయతీల అభివృద్ధికి అధిక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వారి తరఫున ముందుండి పోరాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హసీనా బానో అక్బర్ ఖాన్ వేల్పుల సరిత వెంకటేష్, మేకల శంకరమ్మ, వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, గారే విజయలక్ష్మి శంకర్, పర్శవేణి నిర్మల లచ్చన్న, కల్ల గట్టయ్య,పేట లత దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



గుర్తుతెలియని వాహనం ఢీకొని 17 ఏళ్ల యువకుడు దుర్మరణం



లక్షెట్టిపేట నవంబర్ 16(విజన్ ఆంధ్ర) : మండలంలోని నూరారం రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో 17 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. నూరారం గ్రామానికి చెందిన చెల్లా చరణ్ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి చరణ్ తన అన్న జస్వంత్, మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఆర్అండ్ఆర్ కాలనీ సమీపంలోని హనుమాన్ దేవాలయం నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో లక్షెట్టిపేట వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వారిని ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో చరణ్ రోడ్డుపక్కన ఉన్న చెట్ల పొదల్లోకి ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు ఉన్న అన్న జస్వంత్, సిద్ధార్థ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి తండ్రి చల్ల రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

మహాలింగేశ్వరుడికి విశేష అభిషేకాలు



దండేపల్లి: పవిత్ర శ్రావణ మాసం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని దండేపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ ఆలయంలో మహాశివుడు మహాలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ సాంబారి కిషన్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని మహాలింగేశ్వర స్వామిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి అభిషేకాలు, అలంకరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

మున్సిపాలిటీకి 165 సింగరేణి దుకాణాలు?

- రెవెన్యూ అధికారుల ప్రత్యేక సర్వే



బెల్లంపల్లి, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి పట్టణ పరిధిలోని 165 సింగరేణి దుకాణాలను మున్సిపాలిటీకి అప్పగించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్న ఈ దుకాణాలపై ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు. ఆస్తుల బదిలీ ప్రక్రియలో భాగంగా ప్రత్యేక సిబ్బందితో దుకాణాలకు సంబంధించిన సమగ్ర వివరాలను సేకరిస్తున్నారు.

బెల్లంపల్లి మున్సిపాలిటీకి ఈ దుకాణాలు ఆదాయాన్ని సమకూర్చే విలువైన ఆస్తులుగా మారనున్నాయి. అయితే ఇప్పటివరకు వీటిని అధికారికంగా మున్సిపాలిటీకి బదిలీ చేయలేదు. ఈ నేపథ్యంలో సర్వే ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత ఆస్తులను మున్సిపాలిటీకి అప్పగించేలా అధికారులు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. 165 సింగరేణి దుకాణాలు మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చగల విలువైన ఆస్తులని తెలిపారు. సర్వే పూర్తయి, ఆస్తులు అధికారికంగా మున్సిపాలిటీకి బదిలీ అయిన అనంతరం వాటిని పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. దుకాణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పట్టణ ప్రజా సంక్షేమం, పౌర సదుపాయాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పనతో పాటు సమగ్ర పట్టణ అభివృద్ధికి వినియోగిస్తామని వివరించారు.

ఈ సర్వే కార్యక్రమంలో తహసీల్దార్ లావుడియా కృష్ణ, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

బస్ స్టాండ్‌లో 'చైల్డ్ హెల్ప్‌లైన్ 1098' హెల్ప్ డెస్క్ ప్రారంభం



మహబూబ్ నగర్ : ఆపదలో ఉన్న చిన్నారులకు తక్షణ రక్షణ, సహాయం అందించే లక్ష్యంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'చైల్డ్ హెల్ప్ లైన్ 1098' హెల్ప్ డెస్క్‌ను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బస్ స్టాండ్‌కు వచ్చే ప్రయాణికులలో తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు లేదా ఆపదలో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి తక్షణమే భద్రత కల్పించడంలో ఈ హెల్ప్ డెస్క్ కీలక పాత్ర పోషించాలన్నారు. కేంద్రం నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, సిబ్బంది పనివేళలకు సంబంధించిన విధుల పట్టికను (షిఫ్ట్ చార్ట్) స్పష్టంగా రూపొందించి అక్కడ ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి (డీడబ్ల్యూఓ), ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (సంతోష్ కుమార్), డిపార్ట్‌మెంట్ మేనేజర్, కృష్ణ మూర్తి అండ్ మాధవ రావు డిప్యూటీ ఆర్ఎం, అశోక్ అసిస్టెంట్ డిపో మేనేజర్, రెండో పట్టణ ఎస్సై, బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ) సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీఓ), డీసీపీయూ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయకర్త మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (ఎ)

మహబూబ్ నగర్ : బాలానగర్‌లోని ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ (ఎ) మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు అనధికారికంగా గైర్హాజరైన సంబంధిత ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసి, వారి నుంచి వివరణలు కోరాలని సంబంధిత ఆర్‌సీఓ (=జూ)ను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆయన సూచించారు.

నిరంతర కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో విజయాన్ని అందుకోవాలి

- సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్

- విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి..

- రూరల్ సీఐ హనోక్

బెల్లంపల్లి నవంబర్ 16 విజన్ ఆంధ్ర) : విద్యార్థులు నిరంతర కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సబ్ కలెక్టర్ మనోజ్‌కుమార్ సూచించారు. బెల్లంపల్లి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో 'విజేత ఎప్పుడూ ప్రయత్నాన్ని ఆపడు.. ప్రయత్నం మానేసినవాడు విజయం సాధించలేడు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా నిరంతరం ప్రయత్నించాలని, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు.

రూరల్ సీఐ హనోక్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనుకున్న లక్ష్యాలను సాధించినప్పుడే నిజమైన విజయం లభిస్తుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు



కాకుండా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

విద్యార్థి దశలో కొందరు ప్రేమ పేరుతో చదువును నిర్లక్ష్యం చేసి భవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకుంటున్నారని సీఐ పేర్కొన్నారు. నిజమైన ప్రేమ, ఆప్యాయత తల్లిదండ్రుల నుంచే లభిస్తుందని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతూ, తమ ఇబ్బందులను పిల్లలకు తెలియనివ్వకుండా వారి చదువుల కోసం శ్రమిస్తారని వివరించారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడమే వారికి పిల్లలు ఇచ్చే నిజమైన గౌరవమని అన్నారు. తల్లిదండ్రులతో అబద్ధాలు చెప్పకుండా నిజాయతీగా ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ జీవితాన్ని లక్ష్య సాధనకు అంకితం చేసి నిరంతర కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో విజయాన్ని అందుకోవాలని రూరల్ సీఐ హనోక్ పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో ఎంఈవో జె పోచయ్య , 1టౌన్ 2టౌన్ తాళ్లగురిజాల ఎస్సైలు, ఏ ఎస్సై లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

మామిడిగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 16 : ఆదిలాబాద్ మండలంలోని మామిడిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భవనాన్ని పరిశీలించి, గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ పాలన మరింత సులభతరం కానుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పారదర్శకమైన పాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

ప్రజావాణిలో 91 వినతుల స్వీకరణ



మహబూబ్‌నగర్ : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్ . బి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే--రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులను అధికారులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ నిర్మల, జెడ్.పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్‌రెడ్డి, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్. రవీందర్ బాధ్యతల స్వీకరణ

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులుగా ఆర్. రవీందర్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. అదిలాబాద్ లో పని చేస్తున్న ఆయన ను డిప్యూటేషన్ పై మహబూబ్ నగర్ గనులు,భూ గర్భ శాఖ శాఖ సహాయ సంచాలకులు(పూర్తి అదనపు బాధ్యతలు) గా నియమిస్తూ గనులు,భూ గర్భ శాఖ

సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు

జిల్లాలో గనులు, భూగర్భ శాఖ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, శాఖాపరమైన అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

కొత్తకొండ వీరభద్రుడి బ్రహ్మోత్సవాల్లో టెండర్ల మాయాజాలం!

- దేవాలయానికి ఆదాయం తెచ్చే టెండర్లు కొందరికే..

- ఆలయం ద్వారా ఆదాయం పొందే టెండర్లు రాజకీయ నాయకులకు, మరియు ఆలయానికి సంబంధించిన వారికే నా?

- రాజకీయ నాయకులు, అధికారుల కనుసన్నల్లోనే టెండర్ల వ్యవహారం?

- పార్కింగ్ టెండర్ దక్కినా స్థలం చూపించరా?

- మళ్లీ రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు లీజు భారం!

- సామాన్యులకు అందని టెండర్లు.. ఉన్నతాధికారులు స్పందించేది ఎప్పుడు?



భీమదేవరపల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 16 : భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న టెండర్ల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాలయానికి ఆదాయం సమకూర్చే టెండర్లు ఒక వర్గానికి, దేవాలయం ద్వారా ఆదాయం పొందే టెండర్లు మరో వర్గానికి కేటాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మెస్, ప్రసాదం వంటి టెండర్లు రాజకీయ నాయకులకు, మరియు ఆలయ సంబంధించిన వారికి దక్కుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలకు ఈ టెండర్లలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం లేకుండా పోతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది.

అధికారులు, రాజకీయ నాయకుల కనుసన్నల్లోనేనా?

దేవస్థానంలో టెండర్ల నిర్వహణలో పారదర్శకత పాటించాల్సిన కార్యనిర్వహణ అధికారి, రాజకీయ నాయకుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మెస్, ప్రసాదం టెండర్ల కేటాయింపుల్లో సామాన్యులకు అవకాశం కల్పించకుండా కొందరికే ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని ప్రశ్నించేవారు లేకపోవడంతో అధికారులు, రాజకీయ నాయకుల ఇష్టారాజ్యంగా టెండర్ల ప్రక్రియ సాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పార్కింగ్ టెండర్‌లో అసలు మాయాజాలం!

పార్కింగ్ టెండర్ వ్యవహారం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. టెండర్‌లో వేలం పాట పాడి హక్కులు దక్కించుకున్న వారికి కనీసం పార్కింగ్ స్థలాన్ని కూడా చూపించని పరిస్థితి ఉందని ఆరోపణలు ఉన్నాయి. టెండర్ దక్కించుకున్న తర్వాత పార్కింగ్ నిర్వహణ కోసం స్థలం కావాలంటే మరోసారి రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు వెచ్చించి లీజుకు తీసుకోవాల్సి వస్తోందని సమాచారం. అసలు పార్కింగ్ స్థలం వివరాలు తెలియజేయకుండా టెండర్లు నిర్వహించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటి? టెండర్ దక్కించుకున్న వారికి స్థలం కేటాయించాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

సామాన్యులకు అవకాశం కల్పించరా?

దేవస్థానానికి సంబంధించిన టెండర్లు అందరికీ అందుబాటులో ఉండాలి. పారదర్శకమైన వేలం ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ నాయకులకు, ఆలయానికి సంబంధించిన కొందరికే టెండర్లు పరిమితమవుతున్నాయనే ఆరోపణలు సామాన్యుల్లో అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి.

ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి!

కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన మెస్, ప్రసాదం, పార్కింగ్ తదితర అన్ని టెండర్ల వివరాలను బహిర్గతం చేయాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. టెండర్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకత పాటించేలా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, సామాన్యులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ ఆయుష్ మిషన్ పథకం కింద ఔట్సోర్సింగ్ పద్ధతిలో మల్టీపర్పస్ వర్కర్ మూడు ఖాళీలకు గాను ఒక పరీక్ష



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 16(విజన్ ఆంధ్ర) : జాతీయ ఆయుష్ మిషన్ పథకం కింద ఔట్సోర్సింగ్ పద్ధతిలో మల్టీ పర్పస్ వర్కర్ మూడు ఖాళీలకు గాను ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇట్టి పరీక్ష 19 నవంబర్ 2026 గురువారం రోజున ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మహబూబాబాద్ యందు నిర్వహించబడునని జిల్లా ఆయుష్ నోడల్ అధికారి మరియు జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు డా.పి కిరణ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించబడునన్నారు. ఈ పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులు ఒక గంట ముందుగా అంటే తప్పనిసరిగా పది గంటలకు రావలసి ఉంటుందని అన్నారు. తమతోపాటు ఆధార్ కార్డు మరియు ద్విచక్ర వాహనం డ్రైవింగ్ లైసెన్స్ గెజిటెడ్ ఆఫీసర్ చేత ఆటెస్ట్ చేయబడినటువంటి కాపీని తప్పకుండా తీసుకురావలసి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు తీసుకురాని వారిని పరీక్ష లోనికి అనుమతించబడదు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు సైకిల్ తొక్కి నడిపించి చూపించవలసి ఉంటుంది కాబట్టి తగినట్టుగా దుస్తులు ధరించి రాగలరన్నారు. అభ్యర్థులు పరీక్ష రాయడానికి తమ పెన్నులను తామే తీసుకొని రావలసి ఉంటుందని, పరీక్ష విధానం తెలుగులో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారి తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై సమీక్ష

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే లక్ష్యం

- ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలిలి

- అధికారుల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ ఆదేశం

- రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న

మహబూబ్ నగర్ : 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' (xఖజీధ్రీ) ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక భద్రత, జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో సీపీఓ నర్సింహులతో కలిసి జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (వీణూలు), మున్సిపల్ కమిషనర్లతో పథకం అమలు, లబ్ధిదారుల గుర్తింపు, నమోదు ప్రక్రియ మరియు క్షేత్రస్థాయి కార్యాచరణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పథకం అమలులో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని అన్ని కుటుంబాలను సమగ్రంగా గుర్తించాలని, అర్హులైన ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి అధికారులు కింది సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు:

?ఖచ్చితమైన వివరాల సేకరణ ఽ ధృవీకరణ: బీమా పొందే వ్యక్తి పేరు, వయస్సు, ఆధార్ వివరాలు, కుటుంబ సభ్యులు మరియు వారు సూచించిన నామినీ వివరాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సేకరించాలి. నమోదు సమయంలో వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి దోషాలు లేకుండా నమోదు చేయాలి.

?ప్రత్యేక నమోదు శిబిరాలు, విస్తృత అవగాహన: పథకం ప్రయోజనాలు, నమోదు విధానంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలి.

?నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్ష: ఎంపీడీఓలు తమ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని వార్డుల్లో నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి. రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

?గ్రామీణ, పట్టణ ప్రాంతాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని, తద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ఫలాలు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

?ఈ సమీక్ష సమావేశంలో సీపీఓ నర్సింహులు, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక బాలల గ్రామసభలు

- బాలల స్నేహపూర్వక గ్రామ పంచాయతీల నిర్మాణమే లక్ష్యం

- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం: స్కోప్

జనగామ / సంగారెడ్డి / యాదాద్రి భువనగిరి । నవంబర్ 14, 2026 బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భద్రతకు గ్రామస్థాయిలో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు బాలల స్నేహపూర్వక గ్రామ పంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నవంబర్ 14న బాలల ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. జనగామ, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) భాగస్వామ్య సంస్థ అయిన స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) చురుకుగా పాల్గొంది.

గ్రామీణ ప్రాంతాల్లో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ఈ ప్రత్యేక గ్రామసభల ప్రధాన ఉద్దేశం. బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, బాలలపై జరిగే హింస, దోపిడీ నివారణ వంటి కీలక అంశాలపై గ్రామసభల్లో విస్తృతంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ, పోలీస్ శాఖ, సెర్ప్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి కమిటీలు, ప్రజలు సమన్వయంతో పాల్గొని బాలల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. బాలల హక్కులకు భంగం కలిగించే సమస్యలను గుర్తించి, బాధిత బాలలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ సేవలు, రక్షణ, పునరావాస సేవలు అందించేలా సంబంధిత శాఖలకు సిఫార్సులు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ సామాజిక దురాచారాన్ని నిర్మూలించేందుకు గ్రామస్థాయి నుంచే ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీల నిర్మాణానికి సంబంధించిన



మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అవసరమైన అన్ని ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ధ్రువీకరించిన గ్రామ పంచాయతీలను మాత్రమే బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని సూచించారు.

బాల్య వివాహాలను అరికట్టడంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మత పెద్దలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు , గ్రామ ప్రజలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే లేదా నిర్వహించే ప్రయత్నాలను గుర్తించి, ముందస్తుగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

మూడు పని దినాల్లోపు సమస్యలపై తదుపరి చర్యలు

గ్రామసభ అనంతర కార్యాచరణలో భాగంగా గ్రామసభల్లో గుర్తించిన బాలల సమస్యలు, అవసరమైన సహాయ సేవలు, సంబంధిత రిఫరల్స్ , సిఫార్సులను గ్రామ పంచాయతీ కార్యదర్శులు మూడు పని దినాల్లోపు సంబంధిత శాఖల అధికారులకు పంపించాలని సూచించారు. తద్వారా బాధిత బాలలకు అవసరమైన రక్షణ, విద్య, వైద్యం, సంక్షేమం, పునరావాస సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్కోప్ సంస్థ ప్రతినిధులు కె. ఉప్పలయ్య, జి. మనోజ్ కుమార్, వి. సోమ నర్సయ్య, ఎన్. రామ గౌడ్ మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో బాలల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు స్కోప్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

బాలల భవిష్యత్తు విషయంలో రాజీపడేది లేదు: డాక్టర్ బండి సాయన్న

స్కోప్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, బాలల సంక్షేమం వంటి అంశాల్లో తమ సంస్థ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని స్పష్టం చేశారు.

"బాలలే దేశ భవిష్యత్తు, వారు దేశ సంపద. ప్రతి బాలుడికి, ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాలతో కూడిన సురక్షితమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై జరిగే హింస, దోపిడీ వంటి సమస్యలను నిర్మూలించేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయి కమిటీలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలి. ఒక్క బాలుడి బాల్యం కూడా అన్యాయానికి బలికాకుండా చూడాలి" అని ఆయన పిలుపునిచ్చాం

చాకచక్యంతో బాలుడిని సురక్షితంగా తల్లికి అప్పజెప్పిన పట్నం పోలీసులు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : ఇబ్రహీంపట్నంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సమీపంలో సోమవారం ఉదయం 7 సంవత్సరాల వయస్సు కలిగిన తివారీ విరాట్ అనే బాలుడు తప్పిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. సదరు బాలుడు స్థానిక పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఇబ్రహీంపట్నం పోలీసులు తక్షణమే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల (సీసీటీవీ) ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ఆధారంగా బాలుడి ఆచూకీని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల సమయస్ఫూర్తి, చాకచక్యం మరియు సీసీ కెమెరాల ఫుటేజీల పరిశీలన ద్వారా కొన్ని గంటల వ్యవధిలోనే బాలుడిని సురక్షితంగా గుర్తించి, అతని తల్లికి అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడిని అతి తక్కువ సమయంలోనే క్షేమంగా గుర్తించి అప్పగించిన ఇబ్రహీంవట్నం పోలీసులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



రూ.5 లక్షల విలువైన 33 ఫోన్లు బాధితులకు అందజేత

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (విజన్ ఆంధ్ర) : సీఈఐఆర్ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి సూచించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసు సాంకేతిక పరిజ్ఞానంతో సత్వరమే రికవరీ చేయవచ్చని తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల పోయిన 33 సెల్ ఫోన్లను బాధితుల ఫిర్యాదుల మేరకు ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. పోర్టల్ సహాయంతో ట్రాక్ చేసి రికవరీ చేసిన ఈ ఫోన్ల విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సీఐ మహేందర్ రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ భాస్కర రావు మరియు సీఈఐఆర్ పోర్టల్ నిర్వాహకురాలు మహిళా కానిస్టేబుల్ శ్రీలతలతో కలిసి బాధితులకు వారి ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోన్లు పోగొట్టుకున్న వారు



వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. పోయిన తమ ఫోన్లు తిరిగి దక్కడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసినందుకు ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి క్రైమ్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ భాస్కరరావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, నవంబర్ 16:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తును స్వీకరించారు. అందులో భూ భారతి 15, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్లు 5,ఇతర 55, మొత్తం 85 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, ఎ వో యునాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు!

- శివ్వంపేట గ్రామంలో అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు?
- మూడు వారాలుగా లష్కర్లను పంపిస్తూ కాలయాపన చేస్తున్నారంటూ గ్రామ యువకుల ఆవేదన

చౌటకూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివ్వంపేట గ్రామంలో బీర్ పరిశ్రమకు ఎదురుగా జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ నిర్మాణం, ఇరిగేషన్ బఫర్ జోన్ మరియు నక్ష బాట ఆక్రమణ సమస్యపై అధికారులు స్పందించడం లేదని గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం గతంలో 07-08-2026న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంపై గ్రామ యువకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గత మూడు వారాలుగా చౌటకూర్ మండల ఇరిగేషన్ అధికారి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించకుండా, కేవలం లష్కర్లను మాత్రమే పంపిస్తూ కాలయాపన చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం (16-11-2026) మరోసారి ప్రజావాణిలో వినతిపత్రం అందజేసి, ఇరిగేషన్ బఫర్ జోన్ మరియు నక్ష బాట వివరాలపై స్పష్టత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా, పలుమార్లు విన్నవించినా శాశ్వత పరిష్కారం చూపకపోతే సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని యువకులు ప్రశ్నిస్తున్నారు.సంబంధిత అధికారులు కేవలం కిందిస్థాయి సిబ్బందిని పంపించడంతో సరిపెట్టకుండా స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని వారు కోరుతున్నారు. బఫర్ జోన్ పరిధి, నక్ష బాట రికార్డుల ఆధారంగా సదరు నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అన్నది తేల్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేస్తున్నారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపైనా చర్యలు తీసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని శివ్వంపేట గ్రామ యువకులు కోరుతున్నారు

ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి దయ్యాల జగదీష్
డిసెంబర్ 15న ఆశా సమ్మెను విజయవంతం చేయండి
జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

ఇబ్రహీంపట్నం, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ. 18 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దయ్యాల జగదీష్, అధ్యక్షులు రుద్రకుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు జి.కవిత అధ్యక్షతన సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు రుద్రకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. అనేక రకాల పనిభారాన్ని మోస్తూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సత్యనారాయణ , జగన్, ఆశ యూనియన్ జిల్లా నాయకులు నీరజ, శోభ, లక్ష్మీ రాణి, లత, శ్రీలత, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య ను ఓదార్చిన మంత్రి దామోదర్ ...

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర నవంబర్ 16 : జోగిపేట స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రెడ్డిపల్లి బ్రహ్మయ్య సతీమణి విరమణి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని మంత్రి దామోదర్ సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు వ్యాపారవేత్త బ్రహ్మయ్య కు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారి కుమారులకు ఓదార్చి ధైర్యంగా ఉండాలని అన్నారు మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి,సీనియర్ నాయకుడు సురేందర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాకూరి వెంకటేశం కౌన్సిలర్స్ పట్లోల్ల ప్రవీణ్,కోరబోయిన నాగరాజ్,కోశికే రాజశేఖర్ వ్యాపారవేత్త చింతల సురేష్ జీషాన్ వెంకట్ చారి, నవీన్ చారి, నరేష్ చారి, యశ్వంత్ చారి లు ఉన్నారు

సిర్గాపూర్‌లో నేడే చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర నవంబర్ 16: సిర్గాపూర్ మండల పరిధిలోని లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నవంబర్ 17వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు సిర్గాపూర్ మండల పరిషత్ కార్యాలయం నమీవంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి. అందాలమ్మ తెలిపారు.

ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, పత్రికా విలేకరులు, ఆహ్వానితులు హాజరుకావాలని ఎంపీడీఓ జి. అందాలమ్మ కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 96 ఫిర్యాదులు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కళా బృందంచే మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు



మెదక్ /రేగోడు నవంబర్ 16(విజన్ ఆంధ్ర) మెదక్ జిల్లా రేగోడులోని తెలంగాణ మోడల్ పాఠశాలో జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు సూచనల మేరకు సోమవారం రేగోడు ఎస్సై పోచయ్య ఆధ్వర్యంలో మెదక్ జిల్లా పోలీస్ కళాబృందం హెడ్ కానిస్టేబుల్ సురేందర్,జనార్ధన్, ఇసాక్,రవి ఆధ్వర్యంలో మోడల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాబృందం సురేందర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మి మోసపోకూడదని గుర్తుతెలియని వ్యక్తులు ఫోను చేసి ఓటీపీలు చెప్పకూడదని, అలాగే ఫోక్స్, సైబర్ ఉమెన్ సేఫ్టీ, ఈవ్ టిజింగ్ లపై విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేయడం జరిగింది.ఈ సమావేశం ఏఎఐ అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్,మండల మాజీ కో ఆప్షన్ చోటు మియా,ఏయంసి డైరెక్టర్ ఫాజిల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరులో 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం..



- లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత..

-ఎదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యం

- డోలు చప్పుళ్లు, మంగళవాయిద్యాల మధ్య ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్‌కు లబ్ధిదారుల ఘన స్వాగతం..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 16(విజన్ ఆంధ్ర)

తొర్రూరు పట్టణంలోని దుబ్బా తండా 5వ వార్డు పరిధిలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నిర్మించిన 280 డబుల్ బెడ్‌రూం (2డీఎఖ) ఇళ్లను స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి , ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి డోలు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో చిరకాల స్వప్నమైన సొంతింటి కల నెరవేరుతున్న ఆనందంతో లబ్ధిదారులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులకు పూలమాలలు, ఘన స్వాగతాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.

అనంతరం ప్రజాప్రతినిధులు 280 డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ఈ ఇళ్ల మంజూరు ఎంతో ఊరటనిచ్చింది. సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే ప్రక్రియలో చొరవ చూపుతూ, తమకు ఇళ్ల మంజూరు పత్రాలు అందించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, అది కుటుంబ భద్రతకు, పిల్లల భవిష్యత్తుకు, గౌరవప్రదమైన జీవితానికి పునాది అని పేర్కొంటూ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేశారు.

తమ జీవితాల్లో చిరస్మరణీయమైన రోజుగా ఈ రోజును గుర్తుంచుకుంటామని, సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి జీవించే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కృతజ్ఞతలు, సంతోషం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

స్థలదాతను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఈ కార్యక్రమంలో మరో విశేషంగా 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి స్థలం అందించిన స్థలదాతను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేందుకు విలువైన స్థలాన్ని అందించడం అభినందనీయమని పేర్కొంటూ, స్థలదాతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రయోజనాల కోసం భూమిని అందించి ఎంతోమంది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజంలో సేవాభావంతో ముందుకు వచ్చే దాతలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సహకారం మరింతమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే దాతల సహకారం ఎంతో విలువైనదని ఈ సందర్భంగా కొనియాడారు.

పండుగ వాతావరణంలో 280 కుటుంబాల ఆనందోత్సాహాలు

దుబ్బా తండా 5వ వార్డు పరిధిలో 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం, మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. ఎన్నో రోజుల నిరీక్షణకు తెరపడుతూ తమ సొంతింటి కల నెరవేరుతున్న తరుణంలో లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తామని లబ్ధిదారులు తెలిపారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, స్థానిక వార్డు కౌన్సిలర్ చపాల బాపు రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పెద్దగాని కళావతి సోమన్న, ముద్దసాని సురేష్, భద్రు నాయక్, బసనబోయిన ఐలమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారిలో అక్రమాలపై విచారణ చేపట్టాలి :పొన్నం బిక్షపతి.

భూపాలపల్లి నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని చిట్యాల, టేకుమట్ల మండలాల్లో ఈడబ్ల్యూఎస్ (ఈడబ్ల్యూఎస్) సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఈ అంశంపై ఫిర్యాదు చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల ఎకరాల వ్యవసాయ భూములు, పట్టణాల్లో విలువైన స్థిరాస్తులు, పెద్ద ఇళ్లు కలిగిన కొందరికి కూడా పేదల కోటాలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు మంజూరయ్యాయనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లు జారీ చేసి ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన నిరుపేద అగ్రవర్ణ విద్యార్థులకు అందాల్సిన అవకాశాలు అనర్హుల చేతుల్లోకి వెళ్లకుండా చూడాలని, విద్యా ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో నిజమైన అర్హులకు న్యాయం జరగాలని పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల ఆధారంగా విద్యా ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి అర్హతలను కూడా పరిశీలించాలని, తప్పుడు సమాచారం లేదా నకిలీ పత్రాలతో సర్టిఫికెట్లు పొందినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి, చిట్యాల, టేకుమట్ల మండలాల్లో జారీ చేసిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లపై సమగ్ర పరిశీలన జరిపించాలని, అర్హత లేని వారికి సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు.

టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటీకి ఘన సన్మానం

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 16 విజన్ ఆంధ్ర : సమాజంలోని విద్యార్థులు, ప్రజలను చైతన్యపరిచేందుకు జర్నలిస్టులు మూడో రాజకీయ ప్రత్యామ్నాయంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటీ అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డిలను ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లకావత్ రమేష్ నాయక్ మరియు విజన్ ఆంధ్ర సిబ్బంది ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలను ఉద్దేశించి నిర్వాహకులు మాట్లాడుతూ.. నూతన కమిటీ చిన్న పత్రికల పట్ల పెద్దన్న పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న పత్రికలు, వాటి ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు కేవలం



వార్తలకే పరిమితం కాకుండా మూడో ప్రత్యామ్నాయ రాజకీయాల్లోకి రావాలని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రాతినిధ్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర జర్నలిస్టులు ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

2509మంది చేయూత పెన్షన్ నూతన పెన్షన్ మంజూరి పత్రాల పంపిణీ..

మంచిర్యాల(ప్రతినిధి) నవంబర్ 16 (విజన్ ఆంధ్ర)మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు.మంచిర్యాల పట్టణంలోని పద్మ నాయక ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 2261మందికి మరియు హాజీపూర్ మండలానికి చెందిన 248 మందికి చేయూత పెన్షన్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య తో పాటు సంబంధిత అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని . అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే మా ఆకాంక్ష అని అన్నారు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవతో 2509 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను అందించడం జరుగుతుందన్నారు.

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని ప్రజా సంక్షేమమే మా ప్రధాన బాధ్యత" అని సురేఖ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, సింగిల్ విండో చైర్మన్ లు రాజేశ్వరరావు , తోట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు , ఉప సర్పంచులు , వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు,పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

బాల్కొండ వాసులకు అత్యంత గౌరవం

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర నవంబర్ 16:

ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టానికి వివిధ ప్రాంతాలకు బాద్యులని నియమించడం జరిగిందని

ఉమ్మడి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టాశీ(ఆర్. టి. ఐ) అధ్యక్షులు,ఉపాధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు, డాక్టర్ పవన్ కుమార్ సోమవారం వారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలలో పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలో మానవ హక్కులకోసం అలాగే సమాచార హక్కు చట్టం పరిధిలో ప్రజా సమస్యలపై స్పందించే నిస్వార్థులని

గుర్తించడం జరిగిందని వారు వివరించారు.ఉమ్మడి జిల్లా లోని వివిధ అసెంబ్లీ నియోజక వర్గలతో పాటు మండలాలకు నియామకాలు పొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి, కామారెడ్డి జిల్లా కేంద్రం అధ్యక్షులుగా రాజ్ కుమార్,(కామారెడ్డి)ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా లింగం,(లింగం పేట్)మద్నూరు బిచ్కుంద అధ్యక్షులుగా రమేష్,(బిచ్ కొండ)బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్,(బోధన్)ఉమ్మడి నిజామాబాదు జిల్లా

కార్యవర్గ సభ్యులుగా జంగం జగదేశ్వర్(బాల్కొండ)

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గా కాలరవి(బాల్కొండ),కమ్మర్పల్లి మోర్తాడ్ మండలాలకు అధ్యక్షులుగా కుండ శేఖర్ (పాలెం),బాల్కొండ మండల అధ్యక్షులుగా తోటనవీన్ (బాల్కొండ) నియమించడం జరిగిందని వారు వివరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు, పవన్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లోని మనవ హక్కుల సంరక్షణ తో పాటు వివిధ కార్యాలయాల్లో పౌర హక్కుల సమాచారం కోరేందుకు ఆర్టిఐ చట్టం పరిధిలో సమాచారం కోరాలని



ఈ సందర్భంగా నియామశీ పొందిన బాధ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కామారెడ్డి రెండు జిల్లాల స్థాయి ఒకరోజు సెమినార్ ను నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో నియామకం పొందిన బాధ్యులు తమ బాధ్యతలపై సెమినర్ లో వివరించడం జరుగుతుందని,ఈ సెమినార్ లో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు శ్రీనివాసరావు గారు తో పాటు ఇతర అధికారులతో పాటు హైకోర్టు న్యాయవాదులు పాల్గొనచున్నారని నర్సింగ్ రావు పవన్ కుమార్ వివరించారు.

కార్తీక తొలి సోమవారం వేళ కల్వకుర్తిలో అన్నదాన మహోత్సవం!

వెంకటేశ్వర స్వామి ఆలయంలో కిటకిటలాడిన అన్నప్రసాద భవనం

- రోజురోజుకు పెరుగుతున్న స్వాముల తాకిడి!





కల్వకుర్తి, నవంబర్ 16: విజన్ ఆంధ్ర : కార్తీక మాస తొలి సోమవారం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం మరింత వైభవంగా కొనసాగుతోంది. కార్తీక సోమవారం పుణ్యదినాన స్వాముల రాకతో అన్నప్రసాద భవనం కలకలలాడింది. రోజురోజుకు స్వాముల సంఖ్య పెరుగుతూ ఈ కార్యక్రమానికి ఆదరణ అంతకంతకూ పెరుగుతోంది.

శివ గురుస్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో వారం రోజులుగా కొనసాగుతున్న ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం మొత్తం 41 రోజులపాటు నిర్వహించబడుతుంది. దాతల చేత, దాతల సహకారంతో ఈ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ప్రతిరోజూ ఉదయం నుంచే శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు దేవాలయానికి చేరుకుని, స్వామి వారిని దర్శించుకుని, భక్తితో అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు.

కార్తీక మాసం అంటేనే శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అందులోనూ తొలి సోమవారం అంటే భక్తులకు ఎంతో పవిత్రమైన రోజు. ఈ రోజున ఉపవాసం ఉండి, శివాలయాన్ని దర్శించుకుని, అన్నదానం చేయడం, అన్నప్రసాదం స్వీకరించడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అందుకే కార్తీక తొలి సోమవారం రోజున కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయానికి స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం స్వామియే శరణం అయ్యప్ప, ఓం నమః శివాయ, జై హనుమాన్ నినాదాలతో మార్మోగిపోయింది. అన్నప్రసాద వితరణకు వచ్చే శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు ఎవరైనా ముందుగా గురుస్వామి ఆనంద్ గౌడ్‌కు తెలియజేయాలని నిర్వాహకులు కోరారు. ఎంతమంది స్వాములు వస్తున్నారో ముందుగా తెలిస్తే అందరికీ సరిపడా, కడుపునిండా అన్నప్రసాదం సిద్ధం చేయడానికి వీలవుతుందని, ఎవరూ అన్నప్రసాదం లేకుండా వెళ్లకూడదనే ఉద్దేశంతోనే ఈ విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. కార్తీక తొలి సోమవారం నాడు జరిగిన అన్నప్రసాద వితరణకు గుడి గాని పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్, అలాగే కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వరాజ్యం అన్నప్రసాద వితరణ చేశారు. వారి సహకారంతో భక్తులందరికీ కడుపునిండా, ప్రేమతో అన్నప్రసాదం అందించారు. దాతల సేవకు భక్తులు, స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇలాగే మరో 34 రోజులపాటు కొనసాగుతుందని, దాతలు ముందుకు వచ్చి అన్నదానంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. అన్నదానం కంటే గొప్ప దానం లేదని, కార్తీక మాసంలో అన్నదానం చేస్తే ఎన్నో రెట్లు పుణ్యఫలం లభిస్తుందని గురుస్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు. దాతలు, భక్తులు ఈ మహా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మకు ఘన నివాళి

సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గుడి వంశీధర్ రెడ్డి



లింగాల గణపురం, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ స్వర్గీయ చామల రంగాయనాయకమ్మ సంస్మరణ కార్యక్రమం శాలిగౌరారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి హాజరై స్వర్గీయ రంగాయనాయకమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఆలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహా పడిపూజ.

- భక్తి పారవశ్యంలో మాలధారులు...



నిజామాబాద్ నవంబర్16:(విజన్ ఆంధ్ర) అయ్యప్ప ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. మండల పూజను పురస్కరించుకొని ఇందూరులోని అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అయ్యప్ప ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా గెలుపొందానన్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పడిపూజ చేయడం దైవానుగ్రహం అన్నారు. ఇందూరులో ప్రతి ఏడాది అయ్యప్ప మాలధారుల సంఖ్య పెరుగుతుందన్నారు. శబరిమలలో ఎలాగైతే ఆలయం ఉంటుందో అదే మాదిరిగా ఇందూరులో ఉండడం విశేషమన్నారు. మహా పడిపూజను ధన్ పాల్ ఉదయ్ కుమార్ స్వామి నిర్వహించారు. పూజా కొనసాగుతున్నంత సేపు పార్శి రాజేందర్ గాన బృందం ఆలపించిన భక్తి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాలధారులు భక్తి పారవశ్యంలో మునిగారు. కార్యక్రమంలో పలువురు గురు స్వాములు, బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జిల్లా మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

- పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్న బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్



నిజామాబాద్ నవంబర్16:(విజన్ ఆంధ్ర) : జిల్లా మున్నూరు కాపుల అభ్యున్నతికి, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ అన్నారు. సోమవారం పంచముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మిద్దె రవికుమార్, దారం పోతన్న, కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని భవనంలో సంఘం
ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. సంఘ సభ్యులు జగన్మోహన్ పటేల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా
బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ మాట్లాడుతూ.. పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలరని, ప్రతి ఒక్కరు ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కాపులంతా ఎలాంటి భేషజాలకు పోకుండా ఒకరికొకరు సహాయ సహకారం అందించుకున్నపుడే కులం అభివృద్ధి చెందుతుందన్నారు.

పంచముఖి మున్నూరు కాపు సంఘంలో 105 మంది సభ్యులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండడం తనను ఆకర్షించిందన్నారు. పంచముఖి మున్నూరు సంఘంతో పాటు, అన్ని సంఘాల అభివృద్ధిని తాను ఆకాంక్షిస్తున్ననన్నారు.

అధ్యక్ష,కార్యదర్శులు,కోశాధికారి మిద్దె రవికుమార్, దారం పోతున్న, కర్క రమేష్
లు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి కోసం మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ ను సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘం గురించి తనకు ముందే తెలుసని, అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఐక్యతతో ఉండటం అభినందనీయం అని చెప్పడంతో పాటు సంఘంలో సభ్యత్వం తీసుకున్నందుకు ఆయనకు సాదర స్వాగతంతో పాటు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కర్క రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ముఖ్య సలహాదారులు హరిదాస్ సాయి రెడ్డి, వైసాక్షి సంతోష్, ఉపాధ్యక్షులు
ముకుందం శ్రీనివాస్, పెద్ద కాపులు ధర్మేందర్, జగదీష్,
మారుతి, సహాయ కార్యదర్శి
రఘునందన్, ప్రచార కార్యదర్శి సంతోష్, కార్యవర్గ సభ్యులు ఆకుల తిరుమల్, బొబ్బిలి కిషన్,రవీందర్, శివకుమార్, పంచముఖి మునూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందులు కలగకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగించుకోవాలి.

- తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు.

- పిఎసిఎస్ ఆధ్వర్యంలో వెలికట్ట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కాకిరాల..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 16(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ డివిజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే దృఢ సంకల్పంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని.. రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు అన్నారు. తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పరిధిలోని వెలికట్ట గ్రామంలో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు, గ్రామ సర్పంచ్ బంధు శ్రీనివాస్ తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చెర్మన్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అందించడమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రధాన లక్ష్యమని, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంఘ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జటోత్ టీకు నాయక్, గ్రామ రైతులు, సంఘ కార్యదర్శి కైత శ్రీను, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 43 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనం

నిజామాబాద్ నవంబర్16:(విజన్ ఆంధ్ర) : నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.

ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.



ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పాటిల్ చొరవ..

రోడ్డు ప్రమాద బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి

ముధోల్ :నవంబర్ 16:విజన్ ఆంధ్ర : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎ డ్ బిడ్ గ్రామానికి చెందిన జిందెవర్ పోతన్నకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పాటిల్ వైద్యులను కోరారు.బాధితుడు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న బోస్లే మోహన్ రావు పాటిల్ వెంటనే స్పందించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని వైద్యులను సంప్రదించారు. బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని, వైద్య ఖర్చులు భరించే స్థోమత లేదని వివరించారు.మానవతా దృక్పథంతో స్పందించి, వీలైనంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించి బాధితుడినికాపాడేందుకు సహకరించాలని వైద్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, పేద కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తున్న బోస్లే మోహన్ రావు పాటిల్ చొరవను పలువురు అభినందించారు.



హెచ్ఎంటీ ప్రీమియర్ లీగ్ సీజన్-6 విజేతగా ఎన్ఆర్ఎస్ జట్టు





- ఫైనల్‌లో రామ్ సీసీపై ఘన విజయం..

- 2.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

- ఎనిమిది జట్ల మధ్య హోరాహోరీ క్రికెట్ పోటీలు

- యువతను వ్యసనాలకు దూరం చేసేవి క్రీడలే: నిర్వాహకులు

- భవిష్యత్తులో జరిగే క్రికెట్ పోటీలకు సహకారం అందిస్తాం: కూన రాఘవేందర్ గౌడ్, దినేష్ పెహెల్వాల్ వాల్మీకి

కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): క్రీడాకారుల ప్రతిభా ప్రదర్శనలు, ప్రేక్షకుల కేరింతల నడుమ నిర్వహించిన హెచ్ఎంటీ ప్రీమియర్ లీగ్ సీజన్--6 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. నవంబర్ 14, 15 తేదీల్లో రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో రామ్ సీసీ జట్టుపై ఎన్ఆర్ఎస్ జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

ఎనిమిది జట్ల మధ్య హోరాహోరీ పోరు

ఆర్‌సీబీ ఫైటర్స్, హెచ్ఎంటీ సోడా, ఎన్ఆర్ఎస్, ప్రకాష్ 11, రామ్ సీసీ, వైట్ ఫైటర్స్, వరలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, వర్మ వండర్స్ జట్లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాయి. నిర్వాహకులు ఫయాజ్, నాగరాజు ఆధ్వర్యంలో పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి.

2.2 ఓవర్లలోనే లక్ష్య ఛేదన

ఫైనల్‌లో టాస్ గెలిచిన రామ్ సీసీ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి మూడు ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 21 పరుగులు సాధించింది. అనంతరం బరిలోకి దిగిన ఎన్ఆర్ఎస్ జట్టు కేవలం 2.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. ఎన్ఆర్ఎస్ కెప్టెన్ బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

యువతను వ్యసనాలకు దూరం చేసేవి క్రీడలే

క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా యువతలో మానసిక ఉల్లాసాన్ని నింపి, వారిని చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని నిర్వాహకులు ఫయాజ్, నాగరాజు పేర్కొన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలనే ఉద్దేశంతోనే ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తులోనూ క్రీడలకు అండగా ఉంటాం

బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కూన రాఘవేంద్ర గౌడ్, దినేష్ పెయివాల్ వాల్మీకి క్రీడాకారులను అభినందించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇకపై నిర్వహించబోయే క్రికెట్ పోటీలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విజేత ఎన్ఆర్ఎస్ జట్టుకు ట్రోఫీ అందజేశారు. ప్రేక్షకుల ఉత్సాహభరిత స్పందన, నిర్వాహకుల సమన్వయంతో హెచ్ఎంటీ ప్రీమియర్ లీగ్ సీజన్--6 విజయవంతంగా ముగిసింది.

కల్వకుర్తిలో భగవద్గీత పోటీల సందడి!

రాష్ట్రస్థాయికి నలుగురు విద్యార్థులు!
- శిశు మందిర్, శ్రీ చైతన్య, ఎస్.పి.ఆర్ విద్యార్థుల అద్భుత ప్రతిభ
- డిసెంబర్ 13న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలు!







తెలంగాణ స్టేట్ బ్యూరో,కల్వకుర్తి, నవంబర్ 16, విజన్ ఆంధ్ర : విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి భవద్గీత పోటీల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా భగవద్గీత పోటీలను కల్వకుర్తిలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందు తాలూకా స్థాయి పోటీలు నిర్వహించి, మధ్యాహ్న భోజన అనంతరం జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను అద్భుతంగా పఠించి అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన నలుగురు విద్యార్థులు డిసెంబర్ 13న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీలకు ఎంపికయ్యారు. శిశు నుండి 2వ తరగతి విభాగంలో శిశు మందిర్ విద్యార్థిని ప్రకృతి, 3, 4, 5 తరగతుల విభాగంలో శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థి గన్నోజు సాహుతేజ్, 6, 7 తరగతుల విభాగంలో ఎస్.పి.ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి వేదసాయి, 8, 9, 10 తరగతుల విభాగంలో శిశు మందిర్ విద్యార్థి వశీకర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారి ప్రతిభను చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నిర్వాహకులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వి.హెచ్.పి సంస్కరణ శిక్షణ విభాగ్ ప్రముఖ్ బొడ్ల మల్లికార్జున్, వి.హెచ్.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వరయ్య, ఆధ్యాత్మిక గురువులు విజయ ప్రతాప్ మహారాజ్, భీమలింగం గౌడ్, విభాగ కార్యదర్శి ఏ. వేణుగోపాల్, టోలి సభ్యులు శంభుప్రసాద్, వి.హెచ్.పి జిల్లా అధ్యక్షులు శివయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, జిల్లా మహిళా ప్రముఖ్ సుకన్య, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివశంకర్, బహుమతి ప్రదాత చంద్రే శ్రీనివాస్ ఎల్.ఐ.సి, రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, పాండురంగారెడ్డి, వసుంధర, కూన స్వప్న, అజిత్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భగవద్గీత కేవలం మత గ్రంథం మాత్రమే కాదని, జీవన విధానాన్ని నేర్పే గ్రంథమని, చిన్న వయసు నుంచే పిల్లలకు గీతా శ్లోకాలను నేర్పిస్తే వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు గీతా శ్లోకాలను కంఠస్థం చేయడంతో పాటు వాటి అర్థాన్ని కూడా తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులు కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.

నెల్లుట్లలో ఘనంగా అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం



అయ్యప్ప భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గుడి వంశీధర్ రెడ్డి

లింగాల గణపురం నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారి కొత్తకొండ గంగాధర్ కన్నె స్వామి స్వగృహంలో గురుస్వామి గుర్రం బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, జిల్లా కార్యదర్శి బొల్లంపల్లి నాగేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ దూసరి గణపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం యాదగిరి, బోయిని రాజు గౌడ్, బుశిగంపల ఆంజనేయులు గౌడ్, జీడికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరాయ రాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రోశయ్య కుటుంబానికి రూ.65 వేల ఆర్థికసహాయం..

స్పందించే మానవత్వం.. సహాయం చేసే గుణం అత్యంత గొప్పలక్షణం..!!
-అభినందించిన డిపిఆర్వో రాజేంద్రప్రసాద్



కురవి భాస్కరనిలయంలో ఆర్థిక సహాయాన్ని జర్నలిస్ట్ రోశయ్య దంపతులకు అందజేసిన డిపిఆర్వో రాజేంద్రప్రసాద్., టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 16(విజన్ ఆంధ్ర)

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ రోశయ్య కూతురు., తల్లీ ఒకేసారి అనారోగ్యానికి గురై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో అండగా నిలిచిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్., వారి పిలుపుతో స్పందించిన దాతల సహాయం చేసే గుణం అత్యంత అభినందనీయమని.., ఇది మరెంతోమందికి స్ఫూర్తిగా నిలవాలని మహబూబాబాద్ డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ అన్నారు.

కురవి మండలకేంద్రంలోని బాస్కరనిలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాశాఖ., భాస్కరసేవాసమితి పక్షాన శ్రీనివాస్ జిల్లాఅధ్యక్షులు వాట్సాప్ గ్రూప్ ద్వారా దాతల సహకారంతో సమీకరించిన రూ.65వేల నగదును జర్నలిస్ట్ రోశయ్య దంపతులకు డిపిఆర్వో రాజేంద్రప్రసాద్., టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అందజేసారు.

ఈ..సందర్భంగా డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ లకు ఆపదవచ్చిన అనేక సందర్భాల్లో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ స్పందించి తన మిత్రుల సహకారంతో నిధులు సమీకరించి అనేకమందికి ముందుండి సహాయం చేసారన్నారు. భవిష్యత్ లోనూ సిహెచ్ శ్రీనివాస్ జర్నలిస్ట్ లకు ఒక భరోసాగా నిలవాలని కోరారు. దీనిని మరికొందరు స్ఫూర్తిగా తీసుకుని సాటి మనిషికి సహాయం చేసే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ లో ఉన్న మానవీయవిలువలు., సహాయం కోరితే స్పందించే గుణాన్ని డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ ప్రత్యేకంగా ప్రశంసించారు..

లిజర్నలిస్ట్ కు ఆపదవస్తే టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా లో అండగా ఉంటుంది...

మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ లకు అండగా ఉంటూ టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తుందని యూనియన్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు విరాహత్ అలీ., రాష్ట్రప్రధానకార్యదర్శి రాంనారాయణ ల ప్రోత్సాహంతో., వారు అందించే ఉత్సాహంతో మహబూబాబాద్ జిల్లాయూనిట్ ఇలాంటి అనేక సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తుందని శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా తాను బాధ్యతలు తీసుకున్న నాటినుండి నేటిదాకా మా..జిల్లాకార్యవర్గం.., జిల్లాలోని జాతీయ., రాష్ట్రనాయకులు., మండలాల బాద్యులు., సభ్యులు నాపై పూర్తి విశ్వాసం ఉంచడం వల్ల., నేను చేసే ప్రతిపనిని నిండుమనసుతో ప్రోత్సాహించడం వల్లే ఎంతోమందికి.. ఎన్నోరకాలుగా ఆసరాగా, అండగా., ధైర్యంగా నిలవగలిగామని అన్నారు. భవిష్యత్ లోనూ మరెన్నో మంచి కార్యక్రమాలను శక్తి మేరకు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాలో నిర్వహిస్తుందని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గతంలో రూ.15వేలు., ప్రస్తుతం రూ.50 వేలు మొత్తం రూ.65 వేలు జర్నలిస్ట్ రోశయ్య కుటుంబానికి అందజేసామని..,

శ్రీనివాస్ సహాయం అడిగితే ఖచ్చితమైన కారణం ఉంటుందనే నమ్మకంతో ఆర్థికనహాకారం అందించిన దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. తనకు ఆర్థికసహకారం అందించడమే కాకుండా., తీవ్రవిషాదంలో ఉన్న సమయంలో తన స్వంత కుటుంబసభ్యునిగా చూసుకుని ధైర్యం నింపిన టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ కు., జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనన్న కు., యూనియన్ బాధ్యులకు ఎప్పుడూ మా.. కుటుంబం రుణపడి ఉంటుందని జర్నలిస్ట్ రోశయ్య తెలిపారు. ఈ.. కార్యక్రమంలో దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమల్ల సహదేవ్., కురవి మండల అధ్యక్షుడు గుంటి సురేష్., సీనియర్ జర్నలిస్ట్ సంగెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్‌లో సత్తా చాటిన శ్రీనిత్య.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక!

లక్షెట్టిపేట నవంబర్,16(విజన్ ఆంధ్ర) : మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రీనిత్య వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. చిన్న వయస్సులోనే క్రీడారంగంలో ప్రతిభ చాటుతూ పాఠశాలకు గుర్తింపు తీసుకురావడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్‌లో నవంబర్ 13 నుంచి 15 వరకు నిర్వహించిన అండర్-14 (ఖ-14) రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో శ్రీనిత్య పాల్గొని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ నందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛం అందించి ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శ్రీనిత్యలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన తల్లిదండ్రులను, శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఆత్మగౌరవంతో కూడిన గృహ వసతి 32వ డివిజన్‌లో నూతన గృహాన్ని ప్రారంభించిన మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ దంపతులు



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే నంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు కొండ సునీత - సత్యనారాయణ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మేయర్ శ్రీ దర్ని మధుకర్, శ్రీమతి సుజాత దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన గృహ వసతిని కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ, నిరంతర కృషి మరియు మార్గదర్శకత్వంతో నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని వివరించారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మేయర్ దర్ని మధుకర్



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతన గృహ నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ డివిజన్‌కు చెందిన లబ్ధిదారురాలు ముక్కెర మౌనిక గారికి మంజూరైన ఇంటి నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్, స్థానిక కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డితో కలిసి హాజరై శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ప్రత్యేక కృషి, సహకారంతో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు 31వ డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి..

- ప్రజా అవసరాలకు వినియోగించాలి
- సర్వే నంబర్ 87లోని భూమిని పరిరక్షించాలని కలెక్టర్‌కు బీఎస్పీ విజ్ఞప్తి



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 16 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, ప్రజా అవసరాలకు మరియు ప్రభుత్వ ఆదాయాభివృద్ధికి ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంచిర్యాల పట్టణంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూములు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడాల్సి ఉండగా, వాటి పరిరక్షణపై అధికారులు తగిన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని బీఎస్పీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సదరు ప్రభుత్వ భూమిలో ప్రస్తుతం ఏ1 (ూ1) హోటల్ ప్రక్కన కొనసాగుతున్నట్లు తెలుస్తోందని, ఈ భూమికి సంబంధించిన వివాదాలు కోర్టులో ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. కోర్టు కేసుల పరిష్కారం కాకముందే కొందరు వ్యక్తులు ఈ భూమిని అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ, బ్లూ షీట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిణామాలు భవిష్యత్తులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ భూములను కొంతమంది స్వప్రయోజనాల కోసం కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చని తెలిపారు. ?ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 87లోని ప్రభుత్వ భూమిపై అధికారులు ప్రత్యేక విచారణ జరిపి పలు చర్యలు చేపట్టాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రభుత్వ భూమిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేసి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ, గ్రంథాలయ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలి. పట్టణంలోని చిరు వ్యాపారులు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి శాశ్వత మార్గం కల్పించడం ద్వారా ఆర్థికంగా అండగా నిలవాలి. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా అభివృద్ధి నిర్మాణాలు చేపట్టాలి. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమి సరిహద్దులను గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలి. మంచిర్యాల పట్టణ అభివృద్ధికి ప్రభుత్వ భూములు ఎంతో కీలకమని, వాటిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం స్థలం లభించని పరిస్థితి ఏర్పడుతుందని, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం బీఎస్పీ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి న్యాయపరమైన ప్రక్రియకు అనుగుణంగా ప్రభుత్వ భూమిని పరిరక్షించి ప్రజా ప్రయోజనాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈసీ మెంబర్ ఎండీ మాతిన్ ఖాన్, మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ పెట్టం చంద్రశేఖర్, నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి దుర్గం గంగారాం, నియోజకవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు ఎండీ రహీం బాబా, నాయకులు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.